ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు

రామచంద్రాపురం, మార్చి13: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో బుధవారం భారతీనగర్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్‌యాదవ్ ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, మెట్టుకుమార్ యాదవ్

ఆర్యవైశ్యుల సంబురాలు

ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటనతో మిఠాయిలు తినిపించుకుంటున్న సంఘం సభ్యులు

సంగారెడ్డి, మార్చి13 : ప్రభుత్వం 16 కులాలకు కార్పొరేషన్లను ప్రకటించడంతో ఆర్యవైశ్యులు సంబురాలు చేసుకున్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహం నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంతకిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు కార్పొరేషన్లు ప్రకటించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి విద్యాసాగర్, కోశాధికారి పుల్లూరి ప్రకాశ్, సభ్యులు నామా భాస్కర్, బుచ్చిలింగం, భాస్కర్, మదన్‌మోహన్, లక్ష్మణ్, శ్రీనివాస్, దేవేందర్, సంతోశ్, శ్రీనివాస్, చందా శ్రీధర్ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి

కోహీర్, మార్చి13: శాంతియుత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ పోలీస్‌శాఖకు సహకరించాలని ఎస్సై చంద్రయ్య కోరారు. బుధవారం కోహీర్ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయా గ్రామాల ముఖ్యనాయకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రచారాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. సమావేశంలో మాజీ సర్పంచులు అశోక్, రాచయ్య, మాజీ ఎంపీటీసీ అశోక్, రాచన్న, పాల్గొన్నారు.

ఆరోగ్యసూత్రాలపై అవగాహన

సిర్గాపూర్, మార్చి 13: మండలంలోని అంతర్గాం ప్రాథమికోన్నత పాఠశాలను నారాయణఖేడ్ హెల్త్ స్పెషలాఫీసర్ సంజీవరెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యసూత్రాలపై సలహాలు సూచనలిచ్చారు. విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంచి అలవాట్లు, పౌష్టికాహారం, పరిశుభ్రతపై ఆయన విద్యార్థులకు అవగాహన చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాంచందర్, సిబ్బంది ఉన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదగాలి

కంకోల్ జిల్లా పరిషత్ పాఠశాల ఫేర్‌వెల్‌లో మాట్లాడుతున్న డీఈవో వెంకటేశ్వర్లు

మునిపల్లి, మార్చి 13: ఉన్నత చదువులతో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని కంకోల్ జిల్లా పరిషత్ పాఠశాలో పదోతరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన విద్యాధికారి మాట్లాడుతూ తరగతిగదిలో ఉపాధ్యాయులు బోధించే పద్ధతిని శ్రద్ధగా వింటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. మునుముందు నిర్వహించే పరీక్షల్లో విజయం సాధించేందుకు పదోతరగతి పరీక్షలు తొలిమెట్టు అన్నారు. పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించి పదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి దశరథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుకారం, సిబ్బంది పాల్గొన్నారు.



ఉసిరికపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల నర్సింహారెడ్డి కుమారుడి వివాహానికి బుధవారం మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీజైపాల్ రెడ్డి, మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి వధూవరులు శ్రీధర్,ఆకాంక్షరెడ్డిలను ఆశీర్వదించారు.

-వట్‌పల్లి, మార్చి 13

ఉపాధి పనులపై బహిరంగ విచారణ

- విధులపై నిర్లక్ష్యం బహిర్గతం
- అగ్రహం వ్యక్తం చేసిన డీఆర్డీఏ జిల్లా అధికారులు
- పలువురికి షోకాజ్ నోటీసులు, జరిమానాలు

ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధి పనులపై బహిరంగ విచారణ చేపడుతున్న అడిషనల్ డీఆర్డీవో బాలరాజ్, సిబ్బంది

న్యాల్‌కల్, మార్చి 13: మండలంలో ఏడాదిపాటు నిర్వహించిన ఉపాధి హామీ పనులపై బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బహిరంగ విచారణ నిర్వహించారు. అడిషనల్ డీఆర్డీవో బాలరాజ్ ఆధ్వర్యంలో 14వ బహిరంగ విచారణ కొనసాగింది. 2022 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2023 మార్చి 31 వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.3.9 కోట్లతో నిర్వహించిన ఉపాధి హామీ పనులకు సంబంధించి వారం రోజులపాటు తనిఖీలు, గ్రామసభలు నిర్వహించినట్లు స్టేట్ రీసోర్స్‌పర్సన్ స్వామి తెలిపారు. గ్రామాల వారీగా నమోదు చేసుకున్న వివరాలను డీఆర్డీలు బహిరంగ విచారణలో వెల్లడించారు. ఇందులో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లో నిర్లక్ష్యం వల్ల అనుకున్న మేర లక్ష్యం నెరవేరలేదు. డిమాండ్ పెట్టిన పనులు చూపించకపోవడం, పనులు లేనప్పుడు నో డిమాండ్ ఇవ్వడం, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న కొందరూ ఉపాహామీ పనులు చేపట్టారని, దరఖాస్తు చేసుకున్న వారికి జాబ్‌కార్డులు ఇవ్వకపోవడం, బిల్లు చెల్లించడంలో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం, పొలాల్లో నాటిన టేకు మొక్కలు జాడలేకపోడం, అవెన్యూ, కమ్యూనిటీ ప్లాంటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం ఫలితంగా సర్వైవల్ రేటు తగ్గిపోవడం తదితర అంశాలను అడిట్ బృందం గుర్తించింది. రికార్డులు సరిగ్గా నిర్వహించకపోవడం, ఫొటోలు నిర్వహణ చేయకపోవడం, కూలీలకు పేస్లిప్‌లు ఇవ్వకపోవడం వంటివి కూడా ఉన్నాయి. ఇవన్నీ విధుల నిర్లక్ష్యంలో భాగంగా గుర్తించిన పలువురు పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, మేట్‌లకు షోకాజ్ నోటీసులు ఇవ్వడమే కాకుండా జరిమానాలు విధించారు. అనంతరం అడిషనల్ డీఆర్డీవో బాలరాజ్ మాట్లాడుతూ మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణ సక్రమంగా ఉండాలని, మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నర్సరీలో మొక్కలకు సరిపడా నీరు అందించి ఎండిపోకుండా గ్రీన్ షేడ్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవెన్యూ, కమ్యూనిటీ ప్లాంటేషన్ చేపట్టిన మొక్కలు ఎండిపోకుండా నీరుపోసి సంరక్షించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా జాబ్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ పని కల్పించి, కూలీల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొలతల ప్రకారం నాణ్యతవంతంగా పనులు ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ ఏపీవో నాగేశ్వర్‌రావు, ప్లాంటేషన్ మేనేజర్ మణికుమార్, అంబుడ్‌మేన్ బోజిరెడ్డి, ఎంపీడీవో సురేశ్, ఈజీఎస్ ఏపీవో రంగారావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ పథకం టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

మొక్కలను కాపాడాలి

కోహీర్, మార్చి 13: హరితహారం మొక్కలను వందశాతం కాపాడాలని ఎంపీడీవో భారతి అన్నారు. బుధవారం కోహీర్ పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎవరైన హరితహారం మొక్కలకు నష్టం చేకూరుస్తే వారికి జరిమానా విధించాలని సూచించారు. గృహజ్యోతి లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలన్నారు. గురువారం నుంచి వినియోగిదారుల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు.

అవిశ్వాసంపై స్టే ఎత్తివేత

జిన్నారం, మార్చి 13 : జిన్నారం ఎంపీపీ పీఠంపై విధించిన స్టే తొలిగిందని జిన్నారం, మాదారం ఎంపీటీసీలు వెంకటేశం గౌడ్, భార్గవ్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ జిన్నారం ఎంపీపీపై ఫిబ్రవరి 26న జరగాల్సిన అవిశ్వాస సమావేశంపై కాంగ్రెస్ ఎంపీటీసీలు కోర్టును ఆశ్రయించడంతో స్టే విధించింది. కాగా దీనిని కోర్టు ఎత్తివేసిందిని, ఏప్రిల్ 2వ తేదీలోగా అవిశ్వాస సమావేశం నిర్వహించాల్సి ఉందని ఎంపీటీసీలు తెలిపారు.

నేటి నుంచి రాచన్నస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన బడంపేట రాచన్నస్వామి దేవాలయం

బడంపేట ఆలయంలో కొలువుదీరిన దేవతామూర్తుల విగ్రహాలు

కోహీర్, మార్చి13: రాచన్నస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. మండలంలోని బడంపేట రాచన్నస్వామి ఆలయాన్ని దర్శించుకునేందుకు కర్ణాటక, మహారాష్ట్రతోపాటు పలు ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరానున్నారు. ఆలయం జిల్లాలో అతి పురాతన క్షేత్రంగా పేరుగాంచింది. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వార్యంలో ఆలయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం నుంచి మూడు రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, విద్యుత్, భక్తుల స్నానాలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నారు.

మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు

పాల్గుణ శుద్ధ పంచమి సందర్భంగా గురువారం తంగడపల్లి ఆశ్రమ పీఠాధిపతి శివయోగి శివాచార్య మహాస్వామి బ్రహ్మోత్సవాలను ప్రారంభించనున్నారు. ఉదయం ఐదు గంటలకు ధ్వజారోహణం, శిఖరపూజ, రాచన్నస్వామికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, మహా మంగళహారతి పూజలు ఉంటాయి. రాత్రికి అగ్ని ప్రతిష్ఠతోపాటు గంగాధరస్వామి అమృత వచనాలు, హరికథ, బుర్రకథ, భజనలు నిర్వహిస్తారు. శుక్రవారం ఉదయం స్వామివారికి పల్లకీసేవ అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. జహీరాబాద్‌కు చెందిన కౌలాస్ కుటుంబీకులు శనివారం ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళహారతి నిర్వహించనున్నారు. మధ్యాహ్నం భద్రకాళి సహిత రాచన్నస్వామికి కల్యాణోత్సవాన్ని జరిపిస్తారు. భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం చుట్టూ స్వామివారి రథోత్సవం చేపట్టనున్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం ఉమ్మడి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం కూతురు వివాహం జరిగింది. మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, బక్కి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

-సంగారెడ్డి, మార్చి13

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

రామచంద్రాపురం, మార్చి 13 : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అన్నారు. బుధవారం హెచ్ఐజీలోని కమ్యూనిటీ హాల్‌లో దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవానికి హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నేడు స్వయంశక్తితో ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని తెలిపారు. డివిజన్‌లోని మహిళా సంఘాల ఆర్థికాభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కాత్యాయని, దక్షాయని, కీరవాణి తదితరులు ఉన్నారు.

జ్యోతిప్రజ్వలన చేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

స్వయం పాలన దినోత్సవం

సిర్గాపూర్: అంతర్గాం పాఠశాల స్వయం పాలనలో విద్యార్థులు

సిర్గాపూర్, మార్చి 13: అంతర్గాంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల స్వయంపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భరత్, టీచర్ శివకుమార్ స్వామి పర్యవేక్షణలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

రాయికోడ్‌లో..

రాయికోడ్, మార్చి 13: రాయికోడ్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం విఠల్ పర్యవేక్షణలో చిన్నారులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. స్వయంపాలనలో ప్రతిభకనబర్చిన విద్యార్థులను హెచ్ఎం విఠల్ అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యయులు శివకుమార్, సుధాకార్, శ్రావణి, తులసి, పండరీ, సుధ, పాఠశాల చైర్మన్ గోపాల్, సిబ్బంది ఉన్నారు.

దోమడుగు, మాదారం పాఠశాలల్లో..

గుమ్మడిదల/జిన్నారం, మార్చి13: మండలంలోని దోమడుగు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులు స్వయంపరిపాలన దితన్సోవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులు పాఠాలు బోధించారు. జిన్నారం మండలం మాదా రం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులు పాఠాలు చెప్పారు. హెచ్ ఎం అంజయ్య ఆధ్వర్యంలో ప్రతిభ కనబర్చిన వి ద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పుస్తెమెట్టెలు అందజేత

జిన్నారం, మార్చి 13 : మండలంలోని రాళ్లకత్వ గ్రామానికి చెందిన పొట్ట శ్రీను, వరమ్మ కూతురు పూజిత వివాహానికి బీఆర్ఎస్ నాయకుడు సాయిగౌడ్ చేయూతనిచ్చాడు. బుధవారం పెండ్లింట వధువు పూజితకు పుస్తె మెట్టెలు అందజేశారు. వివాహానికి తనవంతు సహకారం అందించినట్లు సాయిగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో సత్యనారాయణ, మహేశ్, రఘుపతి, పోచయ్య, గణేశ్, శ్రీకాంత్, అనిల్, రాము, అమీర్, ప్రకాశ్, సాయి, నిఖిల్, చిరంజీవి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

జిన్నారం, మార్చి 13 : జిన్నారంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మండల ముదిరాజ్, మత్స్యసంఘం నాయకులు బుధవారం క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రంలో పదహారు కొత్త కార్పొరేషన్ల ఏర్పాట్లతో పాటు ముదిరాజుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నారబోయిన శ్రీనివాస్, సత్యనారాయణ, మహేశ్, నరసింహ, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేశ్, గణేశ్, ఆది ఎల్లయ్య, నీలం వెంకటేశ్, రాజు, రాము, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

జిన్నారం, మార్చి 13 : వావిలాల గ్రామానికి చెందిన పలువురు యువకులు బీజేపీ మండలాధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీజేపీలో చేరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీనియర్ నాయకుడు నర్సింగ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో యువకులు బీజేపీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో శివశంకర్, శంకర్‌యాదవ్, విక్రమ్, విష్ణువర్ధన్, వినయ్, సంపత్, ఓంకార్, విష్ణువర్ధన్ యాదవ్ ఉన్నారు. వీరందరికీ బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాజు, రమేశ్, వెంకటేశ్, శంకర్, సుధాకర్, ఎల్లేశ్, శ్రీను ఉన్నారు.

మహిళా హత్య కేసును ఛేదించిన పోలీసులు

గుమ్మడిదల, మార్చి 13 : మహిళా హత్య కేసును బుధవారం గుమ్మడిదల పోలీసులు ఛేదించారు. జిన్నారం సీఐ సుధీర్‌కుమార్ కథనం ప్రకారం...మహబూబ్‌నగర్ జిల్లా అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన కేతావత్ గోపాల్(డప్పు గోపాల్)కు గతేడాది అక్టోబర్ 28న బాలానగర్, పత్తేనగర్ అడ్డమీద కూలీగా పని చేస్తున్న ముడావత్ మంగమ్మ(40)తో పరిచయం ఏర్పడింది. ఆమె ఒంటిమీదున్న ఆభరణాలపై కన్నేసిన గోపాల్ మంగమ్మను నమ్మించి గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి చీర కొంగుతో చంపి పుస్తెలతాడు, కాళ్లకడియాలు తీసుకుని ఉడాయించాడు. ఆరు నెలల క్రితం మెదక్ జిల్లాలోని నర్సాపూర్ అడ్డామీద శాంతి అనే మహిళలనూ నమ్మించి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి చంపి ఆమె ఒంటిపైనున్న బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించాడు. ఆ ఆభరణాలను సోనిగ్రామం, దేవమ్మగూడెం తండా, చిన్నగొట్టిముక్కల, శివ్వంపేట మండలంలో విక్రయించాడు. అతడిపై మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లాల్లో 5 హత్య కేసులు, 2 రాబరీ కేసులు ఉన్నాయి. కొడంగల్ హత్య కేసులో పదేండ్ల యావజ్జీవ శిక్ష అనుభవించాడు. నల్లవల్లి అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని మహిళా శవాన్ని గతేడాది అక్టోబర్‌లో గుర్తించిన గుమ్మడిదల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి, పోలీసులు కిశోర్, మున్యా నాయక్, వెంకటేశం, సికిందర్, కేసును చాకచక్యంగా ఛేదించి నిందితుడు గోపాల్‌ను పట్టుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లుపోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన పోలీస్‌లను సీఐ అభినందించి రివార్డుల కోసం ఎస్పీకి సిపార్సు చేసినట్లు తెలిపారు.

నేటి నుంచి లక్ష్మీ అనంత పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాలు

రామచంద్రాపురం, మార్చి 13: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో లక్ష్మీ అనంత పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ వేడుకలను ఐదు రోజులపాటు నిర్వహించనున్నారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరానున్నారు. స్వామివారి కల్యాణమహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామంలో స్వామి వారి ఆలయ నిర్మాణం జరిగిన నాటి నుంచి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ఇక్కడి ప్రజల విశ్వాసం. పూర్వం నుంచి గ్రామంలో ఎవరు అధికారంలో ఉంటే వారే స్వామివారి కల్యాణం జరపాలనేది పూర్వీకుల నిర్ణయం. దానికి అనుగుణంగా నాటి నుంచి నేటి వరకు గ్రామస్తులు ఇదే ఆచారాన్ని కొనసాగిస్తున్నారు. గురువారం ఉదయం 6గంటలకు స్వామివారి విశేష అభిషేకాలంకరణతోపాటు గోపూ జ, వరుణపూజ, గణపతిపూజ, యాగశాల ప్రవేశం తదితర పూజలు నిర్వహిస్తారు. రాత్రి 8.03 గంటలకు స్వామివారి కల్యాణం ఉంటుందని ఆలయ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు సామూహిక గణపతి, నవగ్రహ, మహావిష్ణు, లక్ష్మీ, సుదర్శన, లక్ష్మీనరసింహ హోమాలు, పుష్పయాగం ఉంటుందన్నారు. శనివారం తెల్లవారుజామున 4గంటలకు స్వామివారి దివ్య రథోత్సవం, మహాపూర్ణాహుతి, మహాదాశీర్వచనం పూజలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు.

లక్ష్మీ అనంతపద్మనాభ స్వామి ఆలయం

సంగమేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన

స్వామివారికి లక్షబిల్వార్చన నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

ఝరాసంగం, మార్చి 13 : దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా పార్వతీ సమేత సంగమేశ్వర స్వా మికి సహస్ర నామాలు జపిస్తూ లక్ష బిల్వార్చన నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన చేశారు. రాత్రి పల్లకీసేవ, భజన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శశిధర్ తెలియజేశారు. ఆలయ అధికారులు, అర్చకులు, వివిధ రాష్ట్రాల భక్తులు ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో పూజలు

జిన్నారం, మార్చి 13: లక్ష్మీపతిగూడెంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయాన్ని కాంగ్రెస్ నాయకుడు నీలం మధు బుధవారం సందర్శించారు. స్థానిక నాయకులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వస్తే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, ప్రతిఒక్కరూ దైవారాధాన చేయాలన్నారు. మానసిక ప్రశాంతతను ఇచ్చేవి ఆలయాలు మాత్రమే అని చెప్పారు. దేవుడి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నీలం మధును ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జీవన్, భవానీరమేశ్, ఆంజనేయులు, కుమ్మరి కృష్ణ, భవానీఅశోక్ పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు చేస్తున్న నీలం మధు

బహిరంగ ప్రకటన

తేది: 13-03-2024

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా సమాచారమివ్వునది ఏమనగా నా క్లయింట్/లు దిగువ షెడ్యూల్ నందు వివరించబడిన భూముల కొనుగోలుకు సంబంధించి సదరు భూముల యజమానులతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. భూముల వివరాలు మరియు యజమానుల పేర్లు షెడ్యూల్ నందు వివరించబడినవి. నా క్లయింట్/లు పాక్షిక అమ్మక ప్రతిఫలాన్ని కూడా చెల్లించడం జరిగింది. ఒకవేళ ఎవరైనా వ్యక్తి షెడ్యూలు నందు వివరించబడిన భూముల నందు ఏదైనా హక్కు, వాటా, టైటిల్, క్లెయిమ్, స్వాధీనత లేదా ఏ రకమైన ఆసక్తిని కలిగి ఉన్నచో వారు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **ఏడు (7)** రోజులలోగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారుని సంప్రదించగలరు. **ఏడు (7)** రోజుల నిర్దిష్ట కాలవ్యవధిలోగా ఏ విధమైన క్లెయిమ్స్ రానిపక్షంలో ఏ వ్యక్తికి సదరు షెడ్యూల్ భూముల నందు ఏ విధమైన హక్కు లేదా క్లెయిమ్ లేదని భావించబడుతుంది మరియు నా క్లయింట్/లు మొత్తం అమ్మకం ప్రతిఫలాన్ని చెల్లించి సేల్ డీడ్స్/AGPA వంటి అవసరమైన డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతుంది. ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ విధమైన క్లెయిమ్స్ అంగీకరించబడవు.

షెడ్యూల్

సర్వే నెం.	విస్తీర్ణం ఎ. గుం.	ప్రదేశం	యజమానుల పేరు
111/ఆ1 111/ఆ3 111/ఆ4 111/ఆ5 115/ఇ1 152/ఆ	0-12 0-12 0-12 0-12 0-16 ఎ.2.00 గుంటలలో 1-33.50	కొల్లూరు గ్రామం, రామచంద్రాపురం మండలం. సంగారెడ్డి జిల్లా	**మంతెన అశోక్ శ్రీనివాస్ రాజు,** తండ్రి శ్రీ ఎం.వి. రామ రాజు, R/o. ప్లాట్ నం. 281F, రోడ్డు నం. 10B, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం
47/ఆ1/1 47/ఆ2/1	ఎ.1-01 గుంటలలో 0-05.50	ఏదులనాగులపల్లి గ్రామం, రామచంద్రాపురం మండలం సంగారెడ్డి జిల్లా.	**ఎం. ఆనంద్,** తండ్రి ఎం.వి. రామరాజు, R/o. 8-2-293/82/A/667, రోడ్డు నం.33, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం
48/ఆ1/1/4 48/ఆ2/2/4 48/ఆ3/4	0-20 0-13 ఎ.0-13 గుంటలలో 0-08.50	ఏదులనాగులపల్లి గ్రామం, రామచంద్రాపురం మండలం సంగారెడ్డి జిల్లా.	**కె. రాజేశ్వరి,** భర్త కె. నిత్యానంద రెడ్డి, R/o. ఇంటి నం. 8-2-269/B/11, రోడ్డు నం.2, చల్లా ఐ కేర్ సెంటర్ దగ్గర, నవోదయ కాలనీ, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం

సం/- V.మనోహర్ ర